
ప్రజాశక్తి

శుక్రవారం 26 జులై 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించి లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమిషనర్ ఛాంబర్లో గురువారం సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 26 శాతం పన్ను వసూళ్లు మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్ను వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించాలన్నారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. సమీక్షలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్ శ్రీనివాసులు, రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కమిషనర్ సూర్యతేజ

కలెక్టరేట్ సగం ఖాళీ..!

◆వెలవెలబోతోన్న కార్యాలయం
◆ఉద్యోగులు, సిబ్బంది కొరత
◆అక్కడ విధుల నిర్వహణకు వెనుకడుగు..

జిల్లా పరిపాలనను నడిపించాల్సిన కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది కొరత ఎదుర్కోంటుంది.. భారీగా ఉద్యోగులు, సిబ్బంది కుర్చీలు ఖాళీగా దర్శనమి స్తున్నా యి. కొందరు ఉద్యోగ విరమణ చేయడం, మరికొందరు బదిలీలపై వెళ్లడంతో ఖాళీలు న్నాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఇతర ప్రాంతాల నుంచి తహశీల్దార్లు జిల్లాకు రానున్నారు.కొత్తగా ఆయా స్థానాల్లోకి రావడానికి ముందుకు రావడం లేదు. కలెక్టరేట్ 'మా కొద్దు సార్ అంటూ ప్రయత్నాలు చేసుకుంటున్నారని తెలిసింది. వంద మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా 30 మంది వరకు ఖాళీగా ఉన్నట్లు తెలు స్తోంది. రికార్డులు నడక స్పీడ్ తగ్గింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలు కలెక్టరేట్కు పెద్దగా రావడం లేదు. సోమవారం 'స్పందన'కు వచ్చి అర్జీలు ఇచ్చి వెళ్లిపోతున్నారు..



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కలెక్టరేట్ ఒకప్పుడు కళకళలాడేది. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలతో నిత్యం రద్దీగా కనిపించేది. వివిధ సెక్షన్లల్లో తమ పనుల కోసం ఆయా సెక్షన్ అధికారులు వద్ద కనిపించేవారు. గత కొద్ది రోజులుగా ఆ పరిస్థితి కనిపించడం లేదు.. ఎన్నికలకు ముందు జిల్లాలోని తహశీల్దార్లుకు ప్రకాశం, గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు. అక్కడ వారిని ఇక్కడకు బదిలీ చేశారు. ఒకప్పుడు కలెక్టరేలో ఉద్యోగం చేయాలంటే ఉత్సహపడేవారు. సిబ్బంది కలెక్టరేట్లో పనిచేస్తున్నాం.. అని గొప్పలు చెప్పుకునే పరిస్థితులు ఉండవి. ఇప్పుడు ఎక్కువ మంది ఇక్కడకు రాడానికి ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ మంది మండలాల్లో పనిచేయడానిక ఆసక్తి చూపుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో కాపురం ఉండడం, ఉదయం 10 గంటలకు ఆఫీసుకు వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి రావచ్చు. మండలాల్లో ఆడుతూ పాడుతూ పనిచేసుకోచ్చు.. కొంత వ్యక్తిగత ప్రయో జనం పొందవచ్చు. అదే కలెక్టరేట్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకే చోట కూర్చొని పనిచేయడం, కంప్యూటర్ వర్క్ ఎక్కువగా ఉండడం, అధికారులు కలెక్టర్, జెసి, డిఆర్ఒ, ఎఒ నితరంతరం పర్యవేక్షణ ఉండడంతో ఎక్కువ మంది ఆసిక్తి చూపడం లేదని తెలుస్తోంది. కొందరు రాజకీయ ఒత్తిడితో తమకు అను కూలమైన ప్రాంతాలకు బదిలీ చేయించ ుకుంటున్నారు. అందుకే కొంత కాలంలో కలెక్టర్ కార్యాలయంలో భారీగా ఉద్యోగులు, సిబ్బంది కొరత వెండాడుతొంది. రికార్డులు నత్తనడక నడు స్తున్నాయి. ఉద్యోగులపై పనిబారం ఎక్కువైపో యిందని వాపోతున్నారు. నిత్యం ప్రజలతో కనిపించే కలెక్టరేట్ బొసి పోతొంది.

భారీగా ఖాళీలు...!

కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 11 మంది తహశీల్దారులు వివిధ సెక్షన్లల్లో సూపరింటెంటెంట్లుగా పనిచేసేవారు. జిల్లా విడిపోయిన తర్వాత ఏడుగురు తహశీలారులుండగా, ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఖాళీ ఏర్పడిన వెంటనే అవసరాల రిత్యా వెంటనే భర్తీ చేసే వారు. నెలలు తరబడి ఖాళీగా ఉంటున్నాయి. కలెక్టరేట్ అడ్మినిస్టేట్ అధికారి (ఎఒ) పోస్టు కీలకమైంది. మధుసూదన్ శర్మ పదవీ విరమణ చేశారు. డి సెక్షన్ (కోఆర్డనేషన్) సుబ్రమణ్యం విరమణ చేశారు. బి సెక్షన్ (మెజిస్టీరియల్) గుంటూరు బదిలీ అయ్యారు. ల్యాండ్ మేటర్, ల్యాండ్ అక్విజేషన్ మొత్తం 7 సెక్షన్లుకు గానూ ఒక్కరే విధులు నిర్వహి స్తున్నట్లు సమాచారం. డిప్యూటీ తహశీల్దారులు ఐదుగురు ఉన్నారు. సీనియర్ అసిస్టెంట్లు, 6, జూనియర్ అసిస్టెంట్లు 7 ఖాళీలున్నాయి. రీ సర్వేలో డిప్యూటీ తహ శీల్దార్లు ఉన్నారు. రీసర్వేలో ఉన్న జూనియరు అసిస్టెంట్లు ఇప్పుడు సీనియర్ అసిస్టెంట్లు కానున్నారు. కలెక్టరేట్లో మొత్తం 100 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 30 మంది వరకు కొరత ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా పాలనకు గుండెకాయలాంటి కలెక్టరేట్లో ఈ స్థాయిలో ఉద్యోగులు, సిబ్బంది ఖాళీలు ఉండడంతో పాలనపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని తెలు స్తోంది. ప్రస్తుతం ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న తహశీల్దార్లను, సిబ్బందిని తొలి ప్రాధాన్యత క్రమంలో కలెక్టరేట్లో నియమిస్తే కొంత ఇబ్బందులు తీరే పరిస్థితులు కనిపిస్తున్నాయి.



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

జిఒ నెంబర్ 117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబరు 117ను రద్దు చేసి ప్రాథమిక విద్య బలోపేతానికి సహకరించాలని యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం విద్యారంగ సమస్యల పైన జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ జిఒ నెంబర్ 117ను రద్దు చేసి ఒకటి నుంచి ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాలగా కొనసాగించి ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలను పున రుద్ధరించాలని కోరారు. పాఠశాలల అభ్యున్నతికి ఎయిడెడ్ పాఠశాలల అభ్యున్నతికి మున్సిపల్ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల బోధనకు ఆటంకం కలగకుండా ఉపాధ్యాయులను బోధ నేతర పనులకు ఉపయోగించకుండా పూర్తిగా బోధనకు వారి సమయా నికి కేటాయిం చాలన్నారు. జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎంసి అచ్చయ్య ,జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు, కార్యద౯ర్శులు ఎన్ సురేంద్రబాబు, ఎస్కె.ఖాజ వలి,జి. దయాకర్, రూరల్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యద౯ర్శులు వి సీనయ్య, ఎస్కె. రియాజ్ అహ్మద్ ,వెంకటాచలం ప్రధాన కార్యదర్శి సుబ్ర హ్మణ్యం, కొడవలూరు మండలం ప్రధాన కార్యదర్శి తిరుపాలు ,కోవూరు మండలం అధ్యక్షులు కె.సజనా ప్రసాద్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

వెంకటాచలం :పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని విఎస్యు ఇన్ఛార్జి వైస్ఛాన్సలర్ డాక్టర్ ఎస్.విజయ్ భాస్కర్ రావు పేర్కొన్నారు.విఎస్యులో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా విజయ్భాస్కరరావు హాజరయ్యారు.వర్సిటీ ఇన్ఛార్జి రిజిస్ట్రర్ డాక్టర్ కె.సునీత, వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ విజయ, పరీక్షల నిర్వహణ అధికారిని డాక్టర్ ఆర్ మధుమతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్పై సిపిఎం నిరసన

రాష్ట్రానికి అన్యాయం చేశారని విమర్శ



నెల్లూరు రూరల్లో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి అన్యాయం చేసిందని సిపిఎం రూరల్ కమిటీ విమర్శించింది. కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిసి బస్టాండ్ సమీపంలో నిరసన చేపట్టారు. ఆర్టిసి బస్టాండు ఆవరణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రం 10 ఏళ్ల కిందట విడిపో యిందని, ఎలాంటి అభివద్ధికి నోచుకోకుండా ఉన్న దశలో ప్లారమెంట్లో ప్రత్యేక హోదా, విభజన హామీలను అధికార టిడిపి పార్లమెంట్ సభ్యులు ప్రస్తావించక పోవడం శోచనీయమన్నారు. కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధాని కి రూ.15 వేల కోట్లు ఫైనాన్స్ సంస్థల దగ్గర అప్పుగా ఇప్పిస్తామని చెప్పడం రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడమేనన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు అందజేయకుండా ఇటువంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి నిరాశ కలిగిం చినదన్నారు. చట్టబద్ధమైన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక మోదా, విభజన హామీలు లైన విశాఖ రైల్వే జోన్ , మెట్రో లైన్ ,కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం డ్యాం నిర్మాణం, విద్య, వైద్యం పరిశ్రమలు, ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నిధులు అందజేయాల్సి ఉండగా ఆదిశగా బడ్జెట్లో కేటాయింపులు చేయకపో వడం దారుణమన్నార. నీ నిరసనలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, కిన్నెర కుమార్, రూరల్ కమిటీ సభ్యులు సంపత్ కుమార్ ,ఎం. సుధాకర్, వి. శ్రీనివాసులు, కట్టా సతీష్, ఈ ఎస్. బాబు , నందిపాటి మాలకొండయ్య, ఎస్ కే శంషాద్, కండె కోటేశ్వరరావు శాఖ కార్యదర్శి వై ఈశ్వరయ్య, ఓ. సుధీర్, కే సురేష్, వెంకీ ,కె. సుబ్రహ్మణ్యం, జయ ప్రకాష్, జి వెంకటేశ్వర్లు, చిన్న రాజా, ఆటో యూనియన్ రూరల్ అధ్యక్షులు కే .సాంసన్, రిక్షా కార్మిక సంఘం రూరల్ అధ్యక్షులు ఎస్కే. ఖాదర్ బాషా, హమాలి వర్కర్స్ నాయకులు బి. నాగిరెడ్డి , అంజిరెడ్డి, ఆటో నాయకులు జనార్ధన్, ఆటో స్టాండ్ అధ్యక్షులు బి. సుధాకర్ సుబ్బయ్య, ఏడుకొండలు ఉన్నారు.

కందుకూరు : కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టిసి బస్టాండ్ వద్ద నిరసన, రాస్తారోకో జరిగింది. .ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు భారాలు, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేవిధంగా ఉందని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ఒరగిందేమీ లేదన్నారు. బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన ప్రత్యేక హోదా కోసం పోరాడాలని డిమాండ్ చేశారు. ఎన్ కోటేశ్వరరావు టి వెంకట్రావు, ఎం ప్రసాద్ ,డి ఎం రాయుడు, ఎస్ పవన్ కుమార్ ,ఎం పద్మ,సిహెచ్ మోహన్ పాల్గొన్నారు



కందుకూరులో...

'నూతలపాటి'కి పలువురు పరామర్శ

ప్రజాశక్తి -గుడ్లూరు :సిపిఎం కందుకూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు, చే వూరు మాజీ సర్పంచ్, ప్రజల మనిషి నూత ల పాటి నరసింహం కొద్ది రోజుల నుండి, లివ ర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చే వూరు గ్రామం లో ఆయన నివాసం వద్ద గురువారం సిపిఎం నాయకులు పరామర్శించారు .పరామర్శించిన వారిలో సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాలకీర్తి నాగేశ్వరరావు, చే వూరు గ్రామ సిపిఎం శాఖా కార్యదర్శి ఇరువూరు బ్రహ్మయ్య, టిడిపి నేత బోయపాటి శ్రీనివాసులు, స్థానిక నాయకులు పై నీడి హరిబాబు, సుబ్రమణ్యం, వారి కుమారుడు నూ త ల పాటి శ్రీనివాసులు ఉన్నారు. నరసింహం కోలుకొని మరల ప్రజాసేవకు అంకితం కావాలని సిపిఎం మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.



నరసింహంను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

'ఆధార్' కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని మోచర్ల పంచాయతీ పరిధిలోని తెట్టు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని స్థానిక ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. చిన్నారులందరికీ నూతన ఆధార్ కార్డులు తయారుచేసి మంజూరు చేశారు. స్కూల్ విద్యార్థులకు ఆధార్ కార్డులు లేని ఇతరులకి బయోమెట్రిక్ ద్వారా పుట్టిన తేది సర్టిఫికెట్ల ద్వారా నూతన ఆధార్ కార్డులు మంజూరు చేస్తామని, అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



తనిఖీ చేస్తున్న దృశ్యం

ఆహార పొట్లాలు పంపిణీ

కందుకూరు :"ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల్లో భాగంగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం దాత సహాయంతో ఊరిబయట నివసించే వద్ధులను,పిల్లలను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ పాల్గొన్నారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రెజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ ఉన్నారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో

ఎయిడెడ్ విద్యాసంస్థలు నిర్వీర్యం : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎయిడెడ్ విద్యా సంస్థలకున్న విలువైన అస్తులుపై కన్నేసిన వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందని, వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్లనే రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన వి ఆర్ కాలేజీ లాంటివి సైతం మూతపడ్డాయని టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతేక చొరవ తీసుకుని,రాష్ట్ర వ్యాప్తంగా మూత పడిన ఎయిడెడ్ విద్యా సమస్థలను పునరుద్ధరించాలన్నారు. గతంలో పేదవారికి ఉచితంగా విద్య నందించాలనే ఉద్దేశంతో అనేకమంది ఎయిడెడ్ విద్యా సమస్థలను నెలకొల్పడం జరిగిందని, వీరు చేస్తున్న సేవలను గుర్తించిన గత ప్రభుత్వాలు ఈ విద్యాసంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ అందజేసిం దని గుర్తు చేశారువైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 2002 ఎయిడెడ్ పాఠశా లలు ఉండగా,వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల 423 విద్యా సంస్థలు మూత పడగా ,845 విద్యా సంస్థలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ను వదులుకొని ప్రైవేట్ విద్యా సంస్థలు గా మారిపో యాయన్నారు. మూతపడ్డ ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ఒకటైన వి.ఆర్ కళాశాలన్నారు. మంత్రి నారా లోకేష్ ఎయిడెడ్ విద్యా సంస్థలు పై సమీక్ష చేసి నెల్లూరు విఆర్ కాలేజీ లాంటి వాటితో పాటు అవకాశం ఉన్న అన్ని ఎయిడెడ్ విద్యా సంస్థలను పునః ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నేత చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

'టిఆర్ఆర్'లో జాతీయ సెమినార్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'భారతదేశంలో ఆర్థిక సేవలు- అవకాశాలు, సమస్యలు, సవాళ్లు' అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ ఆర్థిక సేవల ఆవశ్యకతను, ఆర్థిక సదుపాయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సెమినార్ ఏర్పాటు చేసిన కళాశాల అర్థశాస్త్ర విభాగాన్ని అభినందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డి.కామయ్య, వివిధ రకాలైన ఆర్థిక సేవలు ప్రజలకు అందుబాటులో రావాలని ఆకాంక్షించారు. ప్రధాన ఉపన్యాసం చేసిన జవహర్లాల్ నెహ్రూ విద్యాలయం న్యూఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ భారత దేశంలో ఈ ఆర్థిక సేవల యొక్క పురోగతిని వివరించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ గా కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏడుకొండల నరేంద్ర వ్యవహరించారు. ప్యానల్ చర్చల్లో కే.కళ్యాణ్, డిపిఎం, డి ఆర్ డి ఏ, ప్రకాశం జిల్లా- కే. హరిబాబు, ఏజీఎం, యూని యన్ బ్యాంక్- వివి మధుసూదన్ రావు, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, కందుకూరు పాల్గొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడులో అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ సి.హెచ్ శంకర్రావు , క్రైస్ట్ యూనివర్సిటీ బెంగళూరు కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వ యకర్తగా శ్రీ కె నరేష్ రాజా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వ్యవహరించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ తిరుపతి స్వామి , డాక్టర్ కే. సుజాత, డాక్టర్ కె వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆర్థిక సేవల యొక్క ఆవశ్యకతను గురించి అవగాహన కల్పించుకున్నారు.



సెమినార్ బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

పారిశుద్ధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

కార్పొరేషన్ కమిషనర్గా నూతనంగా బాధ్యలు చేపట్టిన కమిషనర్ సూర్యతేజ తన మార్క్ చూపిస్తున్నారు. వేకువ జామున బైక్పై పర్యటిస్తూ సిబ్బంది పనితీరును ఆరా తీస్తున్నారు. అనంతరం కార్యాలయంలో చెట్టును నాటి పర్యావరణానికి నాంది పలికారు. అనంతరం నగర పాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను గురువారం పర్యవేక్షించారు. ముందుగా స్థానిక కుక్కలగుంట వెహికల్ షెడ్ ను తనిఖీ చేసి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో సంభాషించారు. వాహనాల రిపేర్లు, చెత్త సేకరణ ఫ్లోరింగ్ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహనాల డ్రైవర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పెద్ద మార్కెట్ చేపల మార్కెట్, మటన్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు, డ్రైను కాలువల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాత మున్సిపల్ వాటర్ లోని హెడ్ వాటర్ వర్క్ కేంద్రాన్ని పరిశీలించారు. మంచినీటి సరఫరా, నాణ్యత, ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు , ఏ.ఈ లు, సచివా లయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



'అపోలో'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని అపోలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో మెదడులో రక్తస్రావం జరిగిన 78 ఏళ్ల వయస్సు కలిగిన బాధితుడికి వైద్యులు ఎండోస్కోపి పద్ధతిలో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు ఆ వైద్యశాల మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీరాం సతీష్ పేర్కొన్నారు. గురువారం అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. ప్రముఖ. న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ అపోలో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో 78 ఏళ్ళ వ్యక్తి మెదడులో రక్త స్రావానికి గురై వైద్యచికిత్సల నిమిత్తం వారం రోజుల క్రితం అపోలో హాస్పిటల్ లో చేరారన్నారు. అత్యవసర విభాగంలో వైద్య బృందం పరీక్షలు నిర్వహించి, స్కానింగ్ రిపోర్టును పరిశీలించిన డాక్టర్లు ఆరుదైన ఆర్టరీవనోస్ మాలీఫార్మాషన్ అనే జబ్బు వల్ల మెదడులో రక్త స్రావం అయినట్లు నిర్ధారణ చేశాం౯న్నారు. ఇలాంటి కేసులకు పెద్ద ఆపరేషన్ చేసి చికిత్స చేయాల్సి ఉండగా, పేషెంట్ వయసు 78 ఏళ్ళు కావడంతో పెద్ద ఆపరేషన్ చాలా క్లిష్టతరమని, అదే సమయంలో ప్రాణాపాయంఉంటుందని బాధితుడి కుటుంబ సభ్యులకు వైద్యులు తెలియజేశారన్నారు. ఎండోస్కోపీ పద్ధతిలో మెదడిలోని రక్తస్రావాన్ని తొలగించాల్సి ఉంటుందని, ఈ శస్త్రచికిత్సల విధానం బాధితుడి కుటుంబ సభ్యులకు వివరించి వారి అంగీకారంతో మెదడిలోని రక్త స్రావాన్ని తొలగించి ఆర్టరీవనోస్ మాలీఫార్మాషన్ని నయం చేశామన్నారు. వాస్తవంగా ఈ పద్ధతి కాకుండా పెద్ద ఆపరేషన్ చేసినట్లయితే పేషెంట్ ఒక వారం గాని వెంటిలేటర్ లో ఆ తర్వాత ఐసియు లో ఉండాల్సి ఉండేదని, అటువంటిది ఎండోస్కోపీ పద్ధతి ద్వారా చేసే చికిత్సకి పేషెంట్ ఒక మూడు రోజులలోనే పూర్తి ఆరోగ్యవంతుడిగా కోలుకోవడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశామన్నారు. అనాస్థిషియా విభాగాతిపతి డాక్టర్ రాజమోహన్ రెడ్డి ,ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు, వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అపోలో వైద్యులు

నిలిచిన తాగునీటి సరఫరా

ప్రజాశక్తి -గుడ్లూరు :కొందరి నిర్వాకం వల్ల గుడ్లూరు లోని బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాలకి తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో వందలాది కుటుంబాలు వారు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. గుడ్లూరు- బసిరెడ్డిపాలెం రహదారిలో ఉప్పుటేరు సమీపంలో జెసిబితో పని చేస్తూ ఉండగా రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి గుడ్లూరుకి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైనుకు రంధ్రం పడడంతో రక్షిత నీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు వృథాగా నేలపాలైంది.దీంతో నీటి సరఫరా నిర్వాహకులు ఎట్టకేలకు మరమ్మతులు చేశారు. అంతలోనే మరో సమస్య రావటంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. గుడ్లూరులోని పాత రైస్ మిల్లు దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో విద్యుత్ అధికారులు కొందరు విద్యుత్ స్తంభం స్థానంలో మరో కొత్త స్తంభాన్ని బిగించేందుకు పాత స్తంభం ఉన్న ప్రాం తంలో కాకుండా కొంత దూరం వెనకకు జరిపి స్తంభాన్ని బిగించడానికి జెసిపి తో కందకం చేయించగా బిసి కాలనీకి సరఫరా చేసే వాటర్ పైపు లైను దెబ్బతింది. పైపుకి బొక్కబడటంతో తాగునీరు వృథా నేలపాలైంది. పైపు లైన్ మీద బిగించిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి యథావిధిగా యథా స్థానంలో స్తంభాన్ని బిగించాలని సర్పంచ్ శంకరనప్ విద్యుత్తు అధికారులకు విజ్ఞప్తి చేశారు.



పైప్లైన్ నుంచి నీరు వృథాగా పోతున్న దృశ్యం

నిబంధనలు పాటించని

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- వెంకటాచలం : నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు నలబాలపు వెంకటాద్రి కోరారు. గురువారం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఇన్ఛార్జి విసి విజయ్ భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేశారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : డెంగీ మాసోత్సవాల్లో భాగంగా గురువారం కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని నీటి నిల్వలలో గంభూషియా లార్వివోరస్ చాపలను డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎం పెంచలయ్య , డిఎమ్ఒ ఈ హుస్సేనమ్మ ఆధ్వర్యంలో వదిలి పెట్టారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో వివిధ చోట్ల నీటి నిల్వలను గుర్తించి వాటిలో గంబుషియా చేపలను వదిలిపెడుతున్నామన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా దోమల యొక్క లార్వాలను ఆహారముగా తీసుకొని దోమలు వద్ధి చెందకుండా నివారించడం సాధ్యమౌతుందన్నారు. మూలాపేటలోని శివాలయం కోనేరులో గమ్మిషియా చేపలను డిఎంహెచ్ఒ , డీఎంఒ ఆధ్వర్యంలో వదిలిపెట్టారు. సహాయ మలేరియా అధికారి నాగార్జున , ఎస్యుఒ రిజర్వ్ ఒ. జై రాములు, ఎస్యుఒ యుఎల్బి ఈ. శాంసన్ బాబు, ఎస్యుఒ ఎస్. రామారావు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.



గంభూషియా చేపలను వదులతున్న డిఎంహెచ్ఒ

విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అంటూ కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ల ఆధ్వర్యంలో గురువారం 205ఎ రీజియన్ చైర్మన్ పర్యటన సందర్భంగా పట్టణంలోని విక్కిరాలపేట రోడ్డులో సుందరయ్య నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశఉ. మొక్కను నాటారు. ఒక ఆర్య వైశ్య చిరు వ్యాపారస్తురాలుకి పెద్ద గొడుగును అందజేశారు. పేద వైశ్యురాలికి ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, చీరను అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 205ఎ రీజియన్ చైర్మన్ కోటా రాము మాట్లాడుతూ కందుకూరు వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న పేద విద్యార్థులకు వారి విద్యాభివద్ధికి అవస రమైన వస్తువులు పంపిణీ చేసినట్లు తెలి పారు. ఇంకా మురళి తది తరులు మాట్లాడారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ళ క్రష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు ఉన్నారు.



వాటర్బేస్ లిమిటెడ్ కంపెనీ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరక విపూడి పంచాయతీ పరిధిలోని వా టర్ బేస్ లిమిటెడ్ కంపెనీ ఎజిఎం హెచ్ఆర్ ఉత్తమ్ కుమార్ రెడ్డిపై దాడి జరగడాన్ని ఖండిస్తూ ఆ కంపెనీ సిబ్బంది నిరసన తెలిపారు. వివరాల మేరకు వైసిపి అధికారం లోకి వచ్చిన అనంతరం వాటర్ బేస్ కంపెనీ వ్యవహారాల విషయంలో వైసీపీ నాయకుల హవా సాగుతూ వచ్చింది. కంపెనీ యాజమా న్యం, వైసిపి నాయకులు మధ్య కు దిరిన ఒప్పందం గడువు 2024 ఆగ స్టు వరకు ఉంటున్నట్లు తెలుస్తుంది. టిడిపి అధికా రంలోకి రావడంతో సదరు కాంట్రాక్ట్ విషయమై టిడిపి నేతలు కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపారు. గడువు వరకు వేచి ఉండాలని లేదా కాంట్రాక్ట్ వ్యవహారం లో టిడిపి వైసిపి సమానంగా తీసుకోవాలన్న సూచన కంపెనీ యాజమాన్యం నుంచి వచ్చినట్లు వినికిడి. అయితే కంపె నీ యాజమాన్యం చేసిన సూచనకు టిడిపి నేతలు ససేమిరా అన్నారు. వాటర్ బేస్ లోని కాంట్రాక్ట్ పనులు, ఉద్యోగాలు తమ వర్గానికి కేటాయించాలని టిడిపి పట్టుపట్టినట్లు తెలుస్తోంది. ఈ నేప థ్యంలో గురువారం ఉదయం టిడిపి నేతలు వరకవిపూడి గ్రామంలో విధులకు వెళుతున్న ఉద్యోగుల బస్సును ఆపి సమస్య పరిష్కారం కోసం ప ట్టు బట్టినట్లు తెలిసింది. ఈ ఈ విష యం తెలుసుకున్న కంపెనీ ఎజిఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘటనా స్థలికి చేరుకొన్నారు. ఏజీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డికి, టిడిపి నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. అదికాస్త ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో ఎజిఎంకు గాయాలు కావడంతో చికిత్స కోసం కంపెనీ బస్సులో ప్ర యివేట్ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘర్షణలో కొందరు కంపెనీ ఉద్యోగులకు గాయాలు అయినట్లు తెలిసింది. దీంతో సిబ్బంది స్థానిక సచివాలయం వద్ద నిరసన తెలిపారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలి : సిపిఎం

పలుచోట్ల కేంద్ర బడ్జెట్పై వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి పెద్దగా ఒరిగిందేమీ లేదని, దానికి నిరసనగా సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కావలి పట్టణం ఏరియా హాస్పిటల్ సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ఎన్డిఎ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గతంలో రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. ఈసారి రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీల అమలు ఊసే లేదన్నారు. రూ.15వేల కోట్లు అప్పు ఇచ్చి, గొప్పలు చెప్పుకుంటుందని, దానిపై ఎన్డిఎలో భాగస్వాములైన రాష్ట్ర ప్రభుత్వం, సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు తీసుకుని రావడంలో విఫలమయ్యారన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సీనియర్ నాయకులు టి.మాల్యాద్రి మాట్లాడుతూ గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రానికి విభజన హామీలు ఎన్నో ఇచ్చారని ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి ద్రోహం చేసే బడ్జెట్లా ఉందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలు విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు, ప్రత్యేక హోదా, విభజన హామీలు ఏ ఒక్క దానికి కూడా తగిన బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. ముఖ్యంగా విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ చెయ్యబోమని హామీ ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా రామాయపట్నం పోర్టును మేజర్ పోర్టుగా గుర్తించ లేదన్నారు. పెరిగిన ధరలు తగ్గించేందుకు కృషి చేయలేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్రావు, బి.కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణయ్యతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


కావలిలో నిరసన వ్యక్తం సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దేవీప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి న్యాయం జరగలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్డిఎ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండి, ప్రజలను కాపాడతానని, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని అనుకున్నామన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ కేటాయించినప్పుడు ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయిస్తామని, అది అప్పుగా కేటాయిస్తామని చెప్పడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ రైతులకు అన్యాయం జరిగిందని, రైతులకు రుణమాఫీ లేదని, రైతులకు సబ్సిడీ లేదని, రైతులకు ఎరువుల ధరలు పెంచే పరిస్థితి ఉందన్నారు. అనంతరం మాజీమున్సిపల్ వైస్ చైర్మెన్ ఎస్.కె.సందాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు వ్యతిరేకం, కార్పొరేట్లకు అనుకూలంగా ప్రవేశపెట్టిన బడ్జెట్గా ఉందన్నారు. పూర్తి మెజార్టీ ఇచ్చిన టిడిపి ఇవాళ ఎన్డిఎలో సఖ్యతగా వ్యవహరిస్తూ మంత్రి పదవులు తీసుకుంటూ అప్పు తీసుకొని వచ్చి రాజధానిని అభివృద్ధి చేయడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, కృష్ణమోహన్, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, సాలారుద్దీన్, మహబూబ్ బాషా, వాగాల శ్రీహరి, డివైఎఫ్ఐ నాయకులు నంద శీను, తదితరులున్నారు.


నినాదాలు చేస్తున్న ఎంపిటిసి విజయ, నాయకులు

డాక్టర్ బదిలీ ఆపాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

డాక్టర్ల కొరతతో అల్లాడుతున్న ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతమున్న డాక్టర్ బదిలీను ఆపాలని సిపిఎం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఎంపిటిసి కాకు విజయ సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన చేపట్టి వెనుకబడిన మెట్ట ప్రాంతంలో వెంటాడుతున్న డాక్టర్లు కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని నినాదాలతో దద్దరిల్లించారు. ఇప్పటికే మహిళా డాక్టర్ చిన్నపిల్లల డాక్టర్ మరి కొందరు డాక్టర్లు డిప్యూటేషన్లపై ఇతర ప్రాంతాలకు వెళ్లి మెట్టప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బదిలీపై వెళ్తున్న డాక్టర్ను ఆపి డిప్యూటేషన్పై వెళ్లిన వారి డిప్యూటేషన్లు రద్దుచేసి ఉదయగిరి ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లేకపోతే సిపిఎం, రైతు సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సీతారాంపురం సిపిఎం మండల కార్యదర్శి కోడె రమణయ్య, నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, నాయబ్, పెంచలయ్య పాల్గొన్నారు.

అదనపు అమ్మకాలకు పొగాకు బోర్డు అనుమతి



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలో 2023 – 24 పంటకాలానికి గత సంవత్సరం ఇచ్చినట్లు రైతులు పండించిన అదనపు పొగాకును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అమ్ముకోవడానికి పొగాకు బోర్డు అనుమతించిందని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలియజేశారు. అపరాధ రుసుము లేకుండా అనుమతి ఇవ్వటం వల్ల ప్రతి పొగాకు రైతుకు లాభం చేకూరుతుందన్నారు. రైతుల వద్ద ఉన్న అదనపు పొగాకు విక్రయాలు పొగాకు బోర్డును సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రపంచ దేశాలలో పొగాకు పంట తగ్గటం వలన భారతదేశ పొగాకుకు మంచి డిమాండ్ వచ్చిందని, కానీ ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఉండదని, రైతులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చినంత వరకు మాత్రమే పొగాకు పండించాలన్నారు. 2024–25 పంట కాలానికి పొగాకు రైతులకు పొగాకు బోర్డులో ఇండెంట్ ఇవ్వాలని కోరారు. వచ్చే పంట కాలానికి సి.టి.ఆర్.ఐ, కందుకూరులో పొగాకు విత్తనాలు ఇస్తున్నారని, పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియచేశారు. అలాగే పొగాకు బోర్డు అనుమతి లేకుండా అనధికార బ్యారన్లు నిర్మిస్తే వారిపైన పొగాకు బోర్డు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని చట్టాన్ని తీసుకుంటామని డాక్టర్ ఎవిసి సుధీర్కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్యశాల ఆత్మకూరులో పిసి అండ్ పిఎన్డిటి చట్టం అమలుకు సంబంధించి డాక్టర్ ఎవిసి సుధీర్కుమార్ డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లెవల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎవిసి సుధీర్ కుమార్ మాట్లాడుతూ పిసి అండ్ పిఎన్డిటి చట్టం నియమనిబంధనలను లోబడి స్కానింగ్ కేంద్రాలు పనిచేయాలన్నారు. డాక్టర్ శేషారత్నం మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బాలిక విద్యను ప్రోత్సహించాలన్నారు. బి.శ్రీనివాసరావు డిఇఎంఒ మాట్లాడుతూ లింగ వివక్షత తగదని ఆడపిల్లలు- మగ పిల్లలు ఇద్దరు సమానమని లింగ నిష్పత్తి పెంపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్ఎమ్ఒ డాక్టర్ ఉషాసుందరి, ఎఎస్ఐ జె.వెంకయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమ్మ, డి రమణ, ఎన్జిఒ పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించండి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గ్రామాలలో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్మస్రూర్ ఆదేశించారు. గురువారం మండలంలోని బొమ్మవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి గుడిగుంట, గ్రామ సర్పంచ్ నరసింహారావు, మంగుపల్లి గ్రామ సర్పంచ్ కత్తి పెంచలయ్య అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ స్వచ్ఛభారత్పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రతి ఇంటికి జల జీవన్ మిషన్ ద్వారా ప్రత్యేకంగా కొళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి రమేష్, స్వచ్ఛభారత్ ఎంఆర్పి శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

ఆనం కైవల్యరెడ్డి దాతృత్వం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి గ్రామానికి చెందిన ఈటెల రాజమ్మ అని పేద మహిళకు ఆరోగ్య సమస్య కారణంగా ఆపరేషన్కు కావలసిన నగదు లేక ఇబ్బంది పడుతుండటంతో తమ సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె ఆనం కైవల్యరెడ్డి సహృదయంతో తన దాతృత్వంతో ఆమె వైద్యానికి సహాయపడ్డారు. ఆత్మకూరు పట్టణంలో బివిఎస్ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ షకీల వద్ద ఆపరేషన్ నిమిత్తం ఈటెల రాజమ్మ హాస్పిటల్లో చేరిన విషయం తెలుసుకొని డాక్టర్ షకీలతో సంప్రదించి రాజమ్మ ఆపరేషన్కు కావాల్సిన సహాయ సహకారాలు మందులను కూడా అందించారు. దాంతో తమకు ఆపరేషన్ చేయించి మందులను అందించి తమ ఆరోగ్యం మెరుగుపరచిన ఆనం కైవల్యమ్మకు సహకారం అందించిన డాక్టర్ షకీలకు ఈటెల రాజమ్మ, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. రాజమ్మ ఆరోగ్య పరిస్థితిని ఆనం కైవల్యమ్మకు తెలియజేసిన మాదాల కోటేశ్వర, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు వంటేరు మల్లికార్జున, హాస్పిటల్ వద్దకు వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న ఈటెల రాజమ్మను పరామర్శించారు.

కార్యకర్తల శ్రమను గుర్తిస్తాం..

ప్రజాశక్తి-సీతారామపురం : టిడిపి గెలుపుకోసం మండలంలో కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకుడికి న్యాయం జరుగుతుందని నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సంధిరెడ్డి రామారావు పేర్కొన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ప్రస్తుతం ఆసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కారణంగా అందుబాటులో లేరని, నియోజకవర్గంలోకి వచ్చిన తరువాత టిడిపి గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకుడుకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా వారి సేవలు ఎంఎల్ఏ కాకర్ల సురేష్ దృష్టిలో ఉన్నాయని ప్రతి ఒక్కరికీ త్వరలో ఆయా పోస్టుల్లో నామినేటెడ్ పోస్టులు జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా ఎస్సిసెల్ నెలటూరి జాషువా, జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేశ్వరావు, జయరాములు, పెద్దగోస్ తదితరులున్నారు.


సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఫోటోలను మండల టిడిపి నాయకులు సీతారామపురం బిట్ -1 సచివాలయంలో సర్పంచ్ కొడవకంటి భాగ్యమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో చేయలేని అభివృద్ధి ఎన్డిఎ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే చేయడం జరిగిందని, ముఖ్యంగా మెగా డిఎస్సి ఫైల్పై మొదటి సంతకం చేశారని, పెన్షన్దారులకు వైసిపి ప్రభుత్వంలో రూ.1000 పెంచడానికి 5 సంవత్సరాలు పడితే ఎన్డిఎ ప్రభుత్వంలో ఒకేసారి రూ.1000 పెంచినట్లు తెలిపారు. ఉచిత ఇసుక విధానం, ఇటీవల పార్లమెంట్లో సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తూ రూ.15వేల కోట్లు పైగా నిధులను కేటాయించి ఏపీ పట్ల కేంద్రం మొగ్గు చూపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పటిష్టత దేశం మొత్తం తెలిసిందన్నారు. ఎన్డిఎ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని తెలిపారు. సర్పంచ్ కొడవకంటి భాగ్యమ్మ, టిడిపి మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, టిడిపి మాజీ కన్వీనర్ మెట్టు చెన్నకేశవులు, మాజీ ఎంపిటిసి సోమనబోయిన రాజశేఖర్, జిల్లా టిడిపి ఎస్సిసెల్ నాయకులు నెలటూరి జాషువా, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సింగాల నాగేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, పెద్దగోస్, జయరాములు, శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు రాజేష్, లక్ష్మయ్య, బుజ్జి పాల్గొన్నారు.

మంత్రి 'ఆనం'కు ప్రత్యేక కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అనంతసాగరం : ఒకటో నెంబర్ కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని, పొలాలు ఎండిపోతున్నాయని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి మండలం టిడిపి అధ్యక్షులు మునగపాటి సునీత సుబ్బరాజు, స్థానిక నాయకులు కేత శ్రీనివాసులురెడ్డి, చల్లా శివారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లగా మంత్రి ఆనం స్పందించి అనంతసాగరం చెరువు నుండి ఒకటో నెంబర్ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేశారు. ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన విధంగా ఇరిగేషన్ అధికారులు కాలువ ప్రాంతంలో 4వేల సిమెంట్ బస్తాలతో తొట్టిని ఏర్పాటు చేసి ఒకటో నెంబర్ చెరువు కాలువ మరమ్మతులు చేపట్టారు. సాగునీరు వెళ్లే షట్టర్ డి వాటర్ రింగ్తో నీరును తొలగించి షట్టర్ ప్రాంతంలో కాలువ లోపలికి వెళ్లే మట్టిని తొలగించి తాత్కాలికంగా పనులు పూర్తిచేసి దిగువకు తూముల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సాగునీరు చెరువు ఒకటో నెంబర్ తూము షట్టర్ మరమ్మతులను స్పందించిన రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి మండల టిడిపి అధ్యక్షులు మునగపాటి సునీత సుబ్బరాజు, స్థానిక టిడిపి నాయకులు చల్లా శివారెడ్డి, కేత శ్రీనివాసులురెడ్డి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్ నమోదు చేసుకోవాలి



ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని బొమ్మవరం గ్రామంలోని గురువారం అగ్రహారం సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్మస్రూర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలు ఆధార్ నమోదు చేసుకోవాలని కోరారు. ఆధార్ నెంబర్ లేని వారు ఆధార్ నమోదు చేసుకోవాలని, ఆధార్ కేంద్రంలో బయోమెట్రిక్, ఫోన్నెంబర్ లింక్, నూతన ఆధార్ నమోదు, అడ్రస్ మార్పు చేసుకోవచ్చున్నారు. ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు ఇబ్బంది పడకుండా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి రమేష్, డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

కంపచెట్లను తొలగించండి..

ప్రజాశక్తి - వరికుంటపాడు : రోడ్డుకు ఏపుగా పెరిగిన కంపచెట్లను తొలగించాలని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రధానంగా మండలంలోని విరువూరు నుండి మహ్మదాపురం, గొల్లపల్లి, మీదుగా గండిపాలెం గ్రామాలకు పోవు మార్గంలో అలాగే విరువూరు నుండి పెద్దిరెడ్డి పల్లికి పోవు మార్గంలో రోడ్డుకు కంపచెట్లు పెరగడంతో ఎదురుగా వస్తున్నా వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదలకు గురవుతున్నారని వాహన చోదకులు తెలిపారు. అలాగే లక్షలాది రూపాయలు ఖరీదైన కార్లు వాహనాలు దెబ్బతింటున్నా యన్నారు. కంపచెట్లు తొలగించాల్సిన ఆర్అండ్బి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదం జరగక ముందే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లు తొలగించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.



నిర్లక్ష్యం వల్లే మహిళ మృతి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని బొమ్మవరం గ్రామంలోని ఎస్సి కాలనీకి చెందిన పల్లవోలు బుజ్జమ్మ వాంతులు, విరోచనాలతో గురువారం మృతి చెందిన విషయం తెలియదా అని ఆరోగ్య సిబ్బందిని టిడిపి నాయకులు ప్రశ్నించారు. బొమ్మవరంలో గురువారం అగ్రహారం సచివాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఒ తాజ్మస్రూర్కు టిడిపి నాయకులు గూడూరు శ్రీకాంత్ రెడ్డి, కలువాయి వెంకటేశ్వర్లు రెడ్డి, వార్డ్ మెంబర్ పుత్తూరు చిట్టిబాబు, మృతురాలు పలువోలు బుజ్జమ్మ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వాంతులు, విరోచనాలు డయేరియా సూచనలన్నారు. ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పల్లవోలు బుజ్జమ్మ మృతి చెందిందన్నారు. మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.

ఐఎంఎ డాక్టర్లకు సత్కారం



ప్రజాశక్తి-కావలి : రక్తదానంలో కావలి వైద్యులు రికార్డ్ బ్రేక్ చేసి శభాష్ అనిపించుకున్న వైద్యుల బృందాన్ని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి చొరవతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం సచివాలయంలోని ఆయన ఛాంబర్లో సన్మానించారు. జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో 1273 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆల్టైమ్ రికార్డుగా నిలిచారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి, రెడ్క్రాస్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి, వైద్యుడు సేవాభావం కలిగి ఉండి, వైద్యులకు ఆదర్శప్రాయంగా నిలిచారు.

పంటసాగుపై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం : వాతావరణ ఆధారిత పంటల సాగుపై రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రంలో ఉదయగిరి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, ప్రిన్సిపల్ జి.కృష్ణారెడ్డి, డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వాతావరణంలో పెను మార్పులు వచ్చినందు వల్ల మెట్ట రైతులు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని అటువంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి పంటల రకాల ఎంపిక గురించి రైతులకు వివరించారు. అంతేకాకుండా కంది పంటలో అంతర పంటగా అనుములు, వులవ, పెసర, అలసంద వంటి పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. అల్ప వర్షం వల్ల కలిగే దుష్ఫలితాలను నివారించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అయ్యవారిపల్లి సర్పంచ్ చింతనబోయిన దుర్గయ్య యాదవ్, పొలంగారిపల్లి సర్పంచ్ ముత్తారు వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి పి.చెన్నారెడ్డి, మర్రిపాడు మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్, అయ్యవారిపల్లి విఎఎ ఎస్.నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

జిఒ117ను రద్దు చేయాలని వినతి


కావలిలో వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో గల సమస్యలు, జి.ఒ. 117 రద్దు వంటి పలు సమస్యలపైన ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం కావలి రూరల్ మండలంలోని యుటిఎఫ్ సభ్యులు ఉపవిద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖ అధికారులు, మండల పరిషత్ అధికారి, మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్. మండల అధ్యక్షులు షేక్.ముజిబ్ అహమ్మద్ మాట్లాడుతూ పాఠశాలలు తెరిచి 3నెలలు కావస్తున్నా, ఉపాధ్యాయులకు అధిక యాప్ల వల్ల, విద్యాయేతర పనుల వల్ల, బోధనకు ఆటంకం ఏర్పడుతుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఇబ్బందిగా ఉన్న జి.ఒ.117ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యు.టి.ఎఫ్. ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, వి.హెచ్.ఎల్. ప్రసాద్, సి.ఆర్. ఎం.లక్ష్మీ, ఉపాధ్యాయులున్నారు.

ప్రజాశక్తి-సంగం : ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపిడిఒ, తహశీల్దార్, ఎంఇఒ కార్యాలయాలలో ఉపాధ్యాయుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి వేణు, అధ్యక్షుడు ఐ.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా వ్యవస్థకు గుదిబండగా మారిన 117జిఒను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఒకే కామన్ సిలబస్ను అమలు చేయాలని ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం సమానంగా నడపాలని, ప్లస్టు పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల్లో అవసరమైన దగ్గర ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.


సంగంలో వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

చెరువులో సంపదను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు రాయలనాటి చెరువులో గత 40 సంవత్సరాల క్రితం నాటిన తుమ్మచెట్లు ఇవాళ ఎండిపోతున్న లక్షల విలువచేసే సంపదను కాపాడాలని గురువారం ఎపి రైతు సంఘం, కౌలు రైతుసంఘం నాయకులు గురువారం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 50సంవత్సరాలు క్రితం చెరువులో తుమ్మచెట్లు నాటారని తెలిపారు. కానీ ఇది ఫారెస్ట్కు సంబంధించిందా.. లేక ఇరిగేషన్ డిపార్ట్మెంట్కు సంబంధించిందా.. అర్థం కాని పరిస్థితిగా ఉందని అధికారులు తెలిపారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్కు ఇచ్చిన వినతిపత్రాన్ని సోషల్ ఫారెస్ట్ నెల్లూరు కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ చెరువులో గత 50 సంవత్సరాల క్రితం నాటిన తుమ్మచెట్లు ఇవాళ చెరువులో నీళ్ల లేక ఎండి పోతున్నాయన్నారు. ఇలాంటి ఎండిపోయిన వృక్ష సంపద లక్షల విలువ చేస్తుందని, ఇలాంటి సంపదను ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఉపయోగించుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్కు కృష్ణ ప్రసాద్, కృష్ణ మోహన్, కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, పుల్లయ్య తదితరులున్నారు.


ఇరిగేషన్ ఇఇకి వినతినిస్తున్న రైతు సంఘం నాయకులు


పాఠశాలలో ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వెంకటరావుపల్లి పాఠశాలను ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన పాఠశాలలో 4వ రోజు జరుగుతున్న శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు, స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ పనులు, విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్యాలను, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం, మన దేశ సంస్కృతి అభివృద్ధి, నృత్యాలు, జానపద గేయాలు ప్రదర్శనలు చూస్తూ భిన్నత్వంలో ఏకత్వం అనేది దేశ ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. అన్ని మతాలు కులాలు, జాతులు ప్రజలు అందరూ ఒకటేనని, అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ఎన్నో మతాలు జాతులు ప్రజలు మన దేశంలో నివసిస్తున్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ అందరూ ఒకటిగా ఉండడం దేశ గొప్ప లక్షణమని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు వేసిన భిన్నత్వంలో ఏకత్వ ప్రదర్శన వేషధారణలు హరిదాసు, ఎరుకుల స్వామి, సరస్వతీ దేవి వేషధారణలు మెచ్చి ప్రధానోపాధ్యాయులు ఎం.బలరామయ్యను, ఉపాధ్యాయులను అభినందించారు.



విద్యార్థుల సంఖ్య పెంచేందుకు జిఒ



ప్రజాశక్తి-ఉదయగిరి

బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమై డ్రాప్అవుట్గా విద్య శాపంగా మార కూడదని విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ జిఒను సిద్ధం చేస్తామని చెప్పారని రాష్ట్ర స్వచ్ఛంద సేవాసంస్థల సమాఖ్య అధ్యక్షులు పి వి రమణయ్య తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకటి రెండు, మూడు, తరగతులను అంగన్వాడీలలోనూ 4, 5 తరగతులను హైస్కూల్ కలపటం వల్ల, హైస్కూల్ దూరంగా ఉన్నందున, చిన్నపిల్లలు హైస్కూల్కు వెళ్లలేక, స్కూల్లు మానేసి డ్రాప్అవుట్గా మారారని వెంటనే స్పందించి 1,2,3,4,5 తరగతులను అలాగే ఉంచి, ప్రాథమిక పాఠశాలలను కొనసాగించడానికి జిఒ తేవాలని, దాంతో డ్రాప్అవుట్ శాతం తగ్గుతుందన్నారు. వెంటనే స్పందించిన మంత్రి జిఒకు చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

గెస్ట్ టీచర్ల పోస్టులకు దరఖాస్తులు



ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని గండి పాళెం రెసిడెన్షియల్ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జె.పుష్పరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఉదయగిరి రూరల్, గండిపాళెంలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులకు తెలుగు పిజిటి, గణితం టిజిటి స్టాఫ్ నర్సు సిబ్బంది దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2018 డిఎస్సి నియమ నిబంధనలు ప్రకారం ఆసక్తి గల అభ్యర్థులు 30వ తేదీ లోపు తమ వివరాలతో అప్లికేషన్ ఫారం, అర్హతలు గల జెరాక్స్ పత్రలను పాఠశాలలో సమర్పించాలని కోరారు. నియామకం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారన్నారు.

దోమల నివారణకు చర్యలు



ప్రజాశక్తి-ఉదయగిరి : నీటి నిల్వల నుండి ఉత్పత్తి అయ్యే దోమల నివారణకు గండిపాలెం పి.హెచ్.సి. వైద్యులు డాక్టర్ ఎం.శివకల్పన గంభూషియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కోనేరు, ఆనకట్ట బాలాజీనగర్ ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకల్పన మాట్లాడుతూ నీటిలో నిల్వ ఉన్న దోమ లార్వాలను ఈ చేపలు ఆహారంగా తీసుకుంటాయని దోమల ఉత్పత్తిని అరికట్టగలమని తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైనా డెంగీ, మలేరియా, చికున్గున్యా, ఫైలేరియా తదితర వ్యాధులను నివారించవచ్చన్నారు. దోమల నివారణ కోసం నిరంతరం శ్రమిస్తున్న గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నౌషద్ బాబు, గండిపాలెం పిహెచ్సి హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పరిరక్షకురాలు అంకమ్మ, ఆరోగ్య కార్యకర్తలు నూర్జహాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆట వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ మున్సిపల్ ఉన్నత సి.బి.ఎస్.ఇ. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ఎస్.పద్మతులసి జ్ఞాపకార్థంగా భర్త కృష్ణారావు రూ.6వేలకు పైగా విద్యార్థులకు ఆట వస్తువులు క్రికెట్, షటిల్ బ్యాట్స్, రింగుబాల్స్, త్రోబాల్స్, స్కిప్పింగ్స్, క్యారంబోర్డ్సు, చెస్స్ బోర్డులను అందజేశారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ అభ్యర్థన మేరకు బహూకరించారు. కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ టి.కొండారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, బి.శర్వాణి, కెఎస్.అంజాద్అలీ, ఐ.శ్రీనివాసులు, షేక్.సాబిరాబేగమ్, కె.విజయలక్ష్మి, బి.సుమనా, ఎ.వి.సుబ్బయ్య, కె.ఏసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

31న పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ



పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు చదవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు 31వ తేదీన గవర్నమెంట్ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే స్పాట్అడ్మిషన్ గురించి ప్రిన్సిపాల్ జె.రాంప్రసాద్ తగు సూచనలు చేశారు. పాలిటెక్నిక్లో చేరే విద్యార్థులు పదవ తరగతి పాస్ అయిన వారు మార్కుల జాబితా, టిసి, స్టడీ సర్టిఫికెట్, నాలుగు నుంచి పదవ తరగతి వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణపత్రం, పాలిసెట్ హాల్టికెట్, పాలిసెట్ ర్యాంక్ కార్డు, ఈడబ్ల్యూస్ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని తెలిపారు. పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్షల్లో అర్హత పొందిన ఒసి, బిసి విద్యార్థులు రూ.700, ఎస్సి ఎస్టి విద్యార్థులు రూ.250 ప్రాసెసింగ్ రుసుము చెల్లించాలన్నారు. పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్షల్లో అర్హత పొందని విద్యార్థులు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు చదవాలి ఆసక్తి ఉన్న ఒసి, బిసి విద్యార్థులు రూ.1100, ఎస్సి ఎస్టి విద్యార్థులకు రూ.350 ప్రాసెసింగ్ రుసుము చెల్లించాలని తెలిపారు. సీటు పొందిన విద్యార్థులు రూ.4700 కళాశాల ఫీజు వెంటనే చెల్లించాలని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండుకాపీలు జిరాక్స్ తప్పక తీసుకురావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి స్కాలర్షిప్ వర్తించదని తెలిపారు.

ప్రజాశక్తి-కావలి : పాలిటెక్నిక్ చదవాలనుకునే విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాలు కోసం షెడ్యూల్ను విడుదల చేశారని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్కుమార్ ప్రియ తెలియజేశారు. 31న బుధవారం స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో బాగంగా ధృవీకరణ పత్రాల పరిశీలన, ఫీజుల చెల్లింపులు అదేరోజు రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వివరాల కోసం ఫోన్ 7989799136, 9908299081, 9912983434 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

బొమ్మవరం చెరువు ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని బొమ్మవరం గ్రామంలో చెరువు ఆక్రమణపై టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. గురువారం అధికారులు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మవరం టిడిపి నాయకులు గూడూరు శ్రీకాంత్ రెడ్డి, కలువాయి వెంకటేశ్వర రెడ్డి, కలువాయి మనోహర్ రెడ్డి, బొమ్మవరం చెరువులోని ఐదు ఎకరాల గుర్తు తెలియని వ్యక్తులు చదును చేసి ఆక్రమించుకుంటున్నారని దానిపై సర్వేయర్ సమరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆక్రమించుకున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

మినీ గోకులాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : అర్హులైన పాడిరైతులు, గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు అవసరాల నిమిత్తం మినీ గోకులాలు నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుం దని పెద్దిరెడ్డిపల్లి పశువైద్య అధికారి రాఘవేంద్ర శర్మ తెలిపారు. అర్హులైన రైతులు వారి ఆధార్ కార్డు, జాబ్కార్డు, స్థలం హక్కు పత్రం, పాస్బుక్ జెరాక్స్లను సంబంధిత పశు వైద్యశాలలో అందజేయాల న్నారు. 25 గోకులాలు మంజూరైనట్లు తెలిపారు.